అల:—(సైనికులతో) సంకెళ్ళనువిప్పి అతడిని ఆదరించండి. ఒక్కక్షణం నన్ను ఒంటరిగా వదిలిపెట్టండి.

—సైనికులూ ముష్కరుడు నిష్క్రమింతురు.

(తనలో) ఏమిటిదీ? నేనూ, ఈదొంగా ఒక్కలాంటివాళ్ళమేనా? అలగ్జాండరుకూడా దొంగే? అవునుకాబోలు.

## దురాశ దుఃఖానికి చేటు

శ్రీమతి జి. గోపీబాయిగారు

అనగాఅనగా ఒకవూరు. ఆవూళ్లో నలుగురుదొంగలు ఉండేవారు. ఆనలుగురుచేరి ఒకషావుకారు ఇంట్లో కన్నంవేశారు. ఆధనముతీసుకొని వెళ్లుతూఉండగా దారిలో ఒక డన్నాడు ఆధనము నలుగురుపంచుకుందామని. ఆమాటకు అందరు సరేనంటేసరేనన్నారు. వాళ్లు అప్పుడు ఒకపాడుదేవాలయము దగ్గరకివచ్చి కూర్చున్నారు. అప్పుడు ఒకడు ఒరే అన్నా మనకునిన్న ఏదేవుడిదయవల్లనో చాలాధనము దొరికింది. ఇప్పుడు కొన్నిరూపాయిలు తీసుకొని బజారుకివెళ్లి మంచిమంచి తినువస్తువులు తెచ్చుకొని కడుపునిండాతిని నీళ్లుత్రాగి అప్పుడు ధనముపంచుకుందాం అని అన్నాడు. ఈమాటకి అందరు వప్పుకొని కొంతడబ్బు ఇచ్చి ఇద్దరిని బజారుకిపంపించేరు. అప్పుడు ఆఇద్దరిలో ఒకడు ఒరేఅన్నా ఇన్నాళ్లనుంచి కష్టపడి డబ్బుసంపాదించేను. ఒకకానియైనను నాదగ్గరలేదు. ముసలివాణ్ణయాను. చచ్చినా ఈడ్చటానికి డబ్బులేదు. కనుక ఇప్పుడైనా మనము జాగ్రత్తపడాలే అని నాకుతోస్తుంది. అని అన్నాడు. అప్పుడు రెండవవాడు నాకుఅల్లాగెతోస్తుంది. నీవె ఆడబ్బుఅంతా మనకు వచ్చేటట్టు ఉపాయంచెప్పాలెఅన్నాడు. దానికి మొదటివాడు నాకు మంచిఉపాయంతోస్తోంది. అదిఏమంటే ఈతినేవస్తువుల్లోవిషంవేసి వాళ్లకిఇచ్చినట్టయితే వాళ్లుఎరగకతిని చచ్చిపోతారు. తరవాత ఆధనంమనము ఇద్దరంపంచుకుందాం అనిఅన్నాడు. దానికి వాడు వప్పుకొన్నాడు. ఇద్దరుచేరి బజారుకువెళ్ళి బర్ఫీ, జిలేబీ, మిఠాయి మొదలైనవికొని వానిలో విషంకలిపి తీసుకువెళ్లేరు గుడిదగ్గరకి. అప్పుడువారు అన్నలారా వచ్చేరా? మీకోసం మేమిద్దరము కాచుకొనిఉన్నాము. చప్పున కాళ్లుచేతులుకడుక్కొని వద్దాము రాండి చాలాఆకలి అవుతున్నది. అని అన్నారు. దానికి వారు సంతోషపడి నలుగురుదొంగలు భావివద్దకెళ్లేరు. అప్పుడు మిఠాయితెచ్చిన ఇద్దరుదొంగలు నీళ్ళు చేత్తూఉండగా వెనకాలనించి ఆఇద్దరిని భావిలోకి తోశేసి బాగాకడుపునిండా నీళ్ళుతాగండి. తాగండినీళ్ళు అని మిగిలినఇద్దరు కేకలువేశారు. అపుడువాళ్ళిద్దరు చచ్చిపోయారు. వారు సంతోషముతో గంతులువేస్తూ పరుగునవెళ్లి అంతా మిఠాయి జిలేబి కడుపునిండాతినేశారు. లేచేటప్పటికి కళ్ళు గిర్రునతిరిగి కిందపడిపోయారు మళ్ళాలేవకుండాను. పాపం. కథ కంచికి మన మింటికి.